


# కిడ్నాప్ గురైన వైశాలి సేఫ్

### - నల్గొండలో అమ్మాయి ఆచూకి

### - రాత్రి వరకే కేసును ఛేదించిన పోలీసులు



**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్ 9, (ప్రభాతవార్త) :**
రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన డెంటల్ డాక్టర్ వైశాలిని కిడ్నాప్ కథ సుఖాంతమైంది. రంగారెడ్డిజిల్లా తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని మన్నెగూడ ఆర్టీఓ కార్యాలయం ముందు షిరియా టౌన్‌షిప్‌లోని దామోదర్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన కూతురు వైశాలిని కిడ్నాప్ సంఘటన శుక్రవారం నగర శివారు ప్రాంతాల్లో సంచలనంగా మారింది. ఈ సంఘటనతో రాష్ట్ర పోలీసులు ఒక్క సారిగా ఉల్కిపడ్డారు. సినీ ఫక్కీలో వంద మందికి పైగా మూకుమ్మడిగా పట్టపగలే అందరు చూస్తుండగా ఇంటికి వచ్చిన బంధువుల ముందు జరిగిన దాడితో దామోదర్‌రెడ్డితో పాటు అతని కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉల్కిపడ్డారు. విచక్షణ రహితంగా దాడి చేయడం, అడ్డు వచ్చిన వారిని సహితం చితకబాదీ డాక్టర్ వైశాలినిని కిడ్నాప్ చేసిన సంఘటన శుక్రవారం రాత్రి వరకు పోలీసులు చేదించారు. కిడ్నాప్‌కు గురైన అమ్మాయి తాను క్షేమంగానే ఉన్నానని తండ్రికి ఫోన్ చేయడంతో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా అమ్మాయి నల్గొండలో ఉందని రాచకొండ పోలీసులు గుర్తించి అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

## ఉపాధి పనులు ప్రారంభించండి : డీఆర్డీఓ కృష్ణన్

**దౌల్తాబాద్, డిసెంబర్ 09, ప్రభాతవార్త:**

నర్సరీని తనిఖీచేస్తున్న డీఆర్డీఓ కృష్ణన్

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని దౌల్తాబాద్, నందారం గ్రామాల్లో శుక్రవారంరోజు జిల్లా డీఆర్‌డీఓ కృష్ణాన్ ఉపాధి పనులపై అధికారులను ఆరా తీశారు. తర్వాత మండల కేంద్రంలో ఉన్న నర్సరీలను తనిఖీ చేశారు. అనంతరం ఈజీఎస్ మరియు పంచాయితీ కార్యదర్శులకు ఉపాధి పనులు, నర్సరీలపై ఎంపీడీఓ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గో న్నారు. ఉపాధి పనులు ప్రారంభించాలని పంచా యితీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమల స్వామి, ఎంపీఓ రవీందర్, ఏపీఓ రజీనికాంత్, టీఏలు పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

# మన ఊరు-మనబడి పనులను వేగవంతం చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి 10 రోజులలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో మన ఊరు-మనబడి పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ మండలాల వారిగా సమీక్షిస్తూ జిల్లాలో మొదటి విడతగా మండలానికి రెండు పాఠశాలలు చొప్పున 19 మండలాలకు మంజూరైన 38 మోడల్ పాఠశాలలను పది రోజులలో అన్ని హంగులతో సిద్ధం చేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద చేపట్టిన ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్‌లు, మరుగుదొడ్ల



నిర్మాణాలతో పాటు ఇతర పనులన్నీ పూర్తి చేసి పాఠశాలకు కలరింగ్ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దాలన్నారు. మిగిలి ఉన్న పనులకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, చేపట్టిన పనులకు వెంటనే యఫ్‌టీఓలు అప్లోడ్ చేయాలని సూచించారు. డిసెంబర్ మాసాంతం వరకు అన్ని హంగులతో పాఠశాలలను సుందరీకరించి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు.

**డబుల్ బెడ్ రూమ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి**
డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని మౌలిక వసతులతో లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సంబధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూంలో విద్యుత్తు, డ్రైనేజీ, రోడ్లు, నీటి సదుపాయం లాంటి అన్ని మౌలిక వసతులతో జనవరి 10వ. తేది వరకు పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ రాజ్, ఆర్.బి, ఇరిగేషన్, టిఎస్ఇడబ్లూఐడిసి శాఖల ఇఇలు, ఏఈలు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

# విద్యార్థులోని నైపుణ్యాన్ని గుర్తించి సైంటిస్టులుగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ నిఖిల

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
విద్యార్థులోని నైపుణ్యాన్ని గుర్తించి భావిభారత సైంటిస్టులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ నిఖిల తెలిపారు. శుక్రవారం వికారాబాద్ కొత్తగడిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో 50వ. జిల్లా స్థాయి సైన్స్, గణితం మరియు పర్యావరణ ప్రదర్శనతో పాటు రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శిని ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది గత మూడు రోజులుగా వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు 220 ప్రదర్శన నిర్వహించగా 79 ప్రదర్శనలు ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక ప్రక్రియను ఎనిమిది మంది జడ్జిలతో చేపట్టారు. జిల్లా నుండి ఐదుగురు బాలికలు రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలో ఎంపికైన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు సూచించిన ప్రదర్శనలు కాకుండా విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకొని వారి అభిప్రాయాల మేరకు ప్రదర్శనలు నిర్వహించేందుకు ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందరితో కలిసిపోయి ఉండడం వల్ల స్నేహ సంబంధాలు పెంచుకోవడమే కాకుండా , కొత్త కొత్త విషయాలు తెలు సుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రదర్శనలో ఎంపిక కాని వారు అధైర్య పడకుండా కసితో, మంచి ఆలోచనలతో ఎక్కువగా నేర్చుకునే అవకాశం ఉంటుందని, భవిష్యత్తులో తమకు మంచి విజయకాశాలు వస్తాయని అందిపుచ్చుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర స్థాయిలో ప్రదర్శించేందుకు విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డిఆర్‌డిఓ సైంటిస్ట్ సాయిరాం, పర్యావరణవేత్త, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ముత్తారెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణాదేవి, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవుడి హుండీకే రక్షణ కరువు

### -దేవాలయాల్లో వరుస దొంగతనాలు

### -హుండీల ధ్వంసం, డబ్బుల చోరీ


పూడూర్‌లోని శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయంలో దొంగలు పగులగొట్టిన హుండి (ఫైల్ ఫోటో)

**మేడ్చల్, డిసెంబర్ 9. ప్రభాతవార్త :**
మేడ్చల్ మండల పరిధిలో గల దేవాలయాల్లో ఇటీవల కాలంలో దొంగతనాలు జరిగి ఇబ్బందిగా మారింది. దేవాలయాల్లో దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేవలం నెల రోజుల్లోనే ఆరు దేవాలయాల్లో దొంగతనాలు జరుగగా భక్తులు ఈ విషయమై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. దేవాలయాల్లో దొంగతనాలు జరుగుతున్నా ఇంతవరకు ఒక్క దొంగనైనా పట్టుకున్న దాఖలాలు లేవు. కేవలం చిన్ని చిన్న దేవాలయాలను టార్గెట్ చేస్తూ ఏదైనా ముఠా తిరుగుతుందా లేదా కాకతాళీయంగా దొంగతనాలు ఎక్కిడికక్కడే జరుగుతున్నాయ అనేది మిష్టరీగా మారింది. ఇటీవల కాలంలో మండలంలోని ఎల్లంపేటలోని శివాలయం, నూతన్‌కల్‌లోని ఎల్లమ్మ దేవాలయం, పూడూర్‌లోని శిరామభక్త ఆంజనేయ స్వామి దేవాలయంతో పాటు పలు దేవాలయాల్లో చోరీలు జరిగాయి. ఇంకా కొన్ని గ్రామాల దేవాలయాల్లో చోరీలు జరిగినా ఫిర్యాదు చేయని సంఘటనలు కూడ ఉన్నాయి. శుక్రవారం మేడ్చల్ పట్టణ నడిబొడ్డులో ఉన్న వినాయక్ నగర్ కాలనీలోని ఎల్లమ్మ దేవాలయంలో చోరి జరిగింది. ఆలయంలోని హుండిని పగులగొట్టి సుమారు రూ. 40 వేల వరకు నగదును దోచుకెళ్లారని ఆలయ నిర్వహకులు పెర్కొంటున్నారు. వరుసగా జరుగుతున్న దొంగతనాల తీరు కేవలం దేవాలయాలనె టార్గెట్ చేసినట్లుగా స్పష్టం అవుతున్నది. ఊరికి చివరన ఉన్న వాటితో పాటు ఊరి మద్యలో ఉన్న గుళ్లల్లో కూడ దొంగలు చొరబడి తలుపుల తాళాలు పగులొట్టి, ఆలయాల్లోని హుండీలను ద్వంసం చేసి అందిన కాడికి దోచుకుంటున్నారు. తమ కోర్కెలు తీర్చే ఆరాద్య దేవుడిగా మొక్కుకునే భక్తులు తమకు తోచిన విధంగా ఆలయాల హుండీల్లో డబ్బులు వేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. కాగా దేవాలయాల్లోని హుండీలనె పగులగొట్టి దొంగలు చోరీలకు పాల్పడుతుంటే పట్టించుకోని పోలీసులు ప్రజల సొత్తు చోరీకి గురికాకుండ ఎంతవరకు చర్యలు తీసుకుంటారో అని ప్రజలు బయాందోళనలకు గురవుతున్నారు. అత్యాదునిక వాహనాల్లో పర్యటించే పోలీసులు దొంగతనాల నివారణ చర్యలు గాని, దొంగలను పట్టుకున్నట్లు కాని ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఇప్పటికైనా స్పందించి దొంగతనాలు నివారణకు చర్యలు తీసుకోవానలి మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ కసిరెడ్డిపై టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి

### -గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభానికి వస్తున్న ఎమ్మెల్సీని అడ్డగింత

### -ఇరువర్గాలు బాహాబాహీ





**తలకొండపల్లి డిసెంబర్9, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డిపై కొంతమంది టిఆర్ఎస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. గ్రామపంచాయతీ కార్యలయం ప్రారంభానికి వస్తున్న కసిరెడ్డిని తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో టిఆర్ఎస్ కార్యకర్తలు, అడ్డగించి అతనికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బస్టాండ్ కడలిలో అతని వాహనానికి అడ్డుగా నిలబడి ఎమ్మెల్సీ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకులను ప్రోత్సహిస్తున్నారని నరసింహ, సజ్జుపాష, నాకం శేఖర్‌తో పాటు మరికొంత మంది టిఆర్ఎస్ కార్యకర్తలు అతనికి అడ్డు తగిలి అతనిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోతయ్య , టిఆర్ఎస్ పార్టీకి చెందిన వాడు కాదని మీరు అధికారికంగా ఈ సమావేశానికి రాకూడదని వాగ్వివాదానికి పాల్పడ్డారు. దీంతో ఎమ్మెల్సీని అడ్డుకున్న విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అనుచరులు మరికొంత మంది సంఘటన స్థలానికి చేరుకోవటంతో ఇరువర్గాలు దాడికి పాల్పడే విధంగా చోటు చేసుకుంది. దీంతో వెంటనే తేరుకున్న స్థానిక పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టెందుకు లాఠీలకు పని చెప్పవలసి వచ్చింది. తలకొండపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోవటంతో స్థానిక సర్పంచ్ లలిత జ్యోతయ్య పాత భవనాన్ని కూల్చి వేసి అదే స్థలంలో నూతనంగా 40లక్షల రూపాయలతో కొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించారు. ఈ భవనానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి తన నిధుల నుంచి 5లక్షల రూపాయలు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న నిధుల నుంచి 5లక్షల రూపాయలు కేటాయిచారు. మీగత 10లక్షలు గ్రామ పంచాయతీ నిధుల నుంచి వెచ్చించి భవనాన్ని పూర్తి చేసి జిల్లాలో ఎవ్వరు పెట్టని విధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గ్రామపంచాయతీ కార్యాలయం పేరు పెట్టి శుక్రవారం ప్రారంభించేందుకు పునుకున్నారు. కాని రాజకీయ పార్టీల అగాధాలతో భవన నిర్మాణ కార్యక్రమం గోడవలు తోపులాటల వరకు వెళ్లింది. అందుకు పోలీసులు కల్పించుకొని ఇరువర్గాలకు నచ్చ జెప్పిటంతో పెద్ద గోడవ ముగిసింది.

## ఎమ్మెల్యే వర్గంలోకి సొసైటీ చైర్మన్, సర్పంచ్

### -మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు సన్మానం


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి, హైదర్ తదితరులు

**పెద్దేముల్, డిసెంబరు 9, ప్రభాతవార్త:**
మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌సి పట్నం మహేందర్‌రెడ్డి వర్గానికి చెందిన పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, రెగొండి సర్పంచ్ హైదర్, తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్‌రెడ్డి, పెద్దేముల్ మాజీ సర్పంచ్ కిషన్ రావు తదితరులు శుక్రవారం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి వర్గంలో చేరారు. ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి అధ్వర్యంలో భారీ ఎత్తున తన అనుచరులతో హైద్రాబాద్‌లో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతును ప్రకటించారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని గజమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోసైటి చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ హైదర్, జితేందర్‌రెడ్డి, కిషన్‌రావు తదితరులు మాట్లాడుతూ... తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్ళడానికి కంకణం కట్టుకున్న పైలెట్ రోహిత్‌రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు. జిల్లాలోనే తాండూరును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ద్వారా రూ.135 కోట్ల నిధులు తెచ్చిన ఘనత పైలెట్‌దేనని అన్నారు. తాండురు అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అహర్నిషలు కృషిచేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డెనని అన్నారు. రాబోయే ఎన్నికలలో తాండూరు ఎమ్మెల్యేగా రోహిత్‌రెడ్డిని గెలిపించడానికి తమ శాయశక్తుల కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రుక్మాపూర్ మాజీ సర్పంచ్ రమేష్, నరేష్‌రెడ్డి, శిబ్లి, లక్ష్మన్ నాయక్, బొంకూరు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 13న నిరుద్యోగ యువతి, యువకులకు జాబ్‌మేళా

### -సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి హారికమురళీగౌడ్


మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వి.హారికమురళీగౌడ్ తన ఛాంబర్‌లో మాట్లాడుతున్న దృశ్యం, పాల్గొన్న ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, డిఆర్‌డిఎ సంబంధిత అధికారి, తదితరులు

**శామీర్‌పేట, డిసెంబరు 9, ప్రభాతవార్త**
ఈ నెల 13వ తేదీన మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిరు ద్యోగ యువతీ, యువకులకు జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని యువత సద్వినియోగం చేసుకోవాలని మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికము రళీగౌడ్ సూచించారు. శుక్రవారం మూడుచింతపల్లి మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిపి హారికమురళీగౌడ్ జాబ్ మేళా వివరాలను తెలియజేశారు. డిఆర్‌డిఏ, ఇజిఎంఎం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన మూడుచింతలపల్లి మండలంలోని గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువ కులకు ఉద్యోగ అవకాశాల కొరకు జాబ్ మేళా నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలిపారు. మూడుచింతలపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువతీ, యువకులు జాబ్‌మేళా కార్యక్రమంలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈజాబ్‌మేళాలో వరుణ్ మోటార్స్, మెడ్‌ప్లస్ ఫార్మసీ, జియో, రిలయన్స్ ట్రెండ్స్, ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ హెల్త్ కేర్ పలు కంపెనీల వారు విచ్చేస్తున్నట్లు తెలిపారు. 18నుంచి 30సంవత్సరాలలోపు ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలలో పాల్గొనటానికి అర్హులని ఎంపిపి.వి.హారికమురళీగౌడ్ తెలిపారు.


**శంకర్‌పల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త :**
అప్పా జంక్షన్ పోలీస్ అకాడమీ వద్ద సీఎం కేసీఆర్ బహిరంగ సభకు శంకర్‌పల్లి మున్సిపల్, మండలం నుండి భారత్ రాష్ట్ర సమితి నాయకులు తరలివెళ్లారు

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### -ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్, డిసెంబర్ 9ప్రభాతవార్త**
అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం దళితబంధు పథకం కింద మంజూరైన అక్విర డిజిటల్ ఎక్స్ రే సెంటర్‌ను పట్టణంలోని రత్నా కాంప్లెక్స్‌లో ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని అన్నారు. అందులో భాగంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆసరా పింఛన్లు, రైతుబంధు, దళితబంధు, రైతుభీమా తదితర పథకాలతో పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని పేరొ ్కన్నారు. సంక్షేమ పథకాలతో పాటు గతంలో ఎన్నడు లేని విధంగా కొడంగల్ నియోజకవర్గాన్ని మంత్రి కేటీఆర్ దత్తత తీసుకున్నాక గడిచిన 4 ఏళ్ళలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతు అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది దుర్మార్గులు రాజకీయ శక్తులు లేని పోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రానున్న రోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలువాలని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శికుమార్‌గుప్త, విష్ణువర్దన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్, సరోజ, కేవీ.రాజేందర్, మాజీ జడ్పీవైస్ చెర్మేన్ క్రిష్ణ, సర్పంచ్ చాంద్‌పాషా, అంజద్, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, అంజద్‌అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు యూ.రమేష్‌బాబు, కె.దస్తప్పలతో పాటు మున్సిపల్ ఏఈ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


దళితబంధు పథకంలో మంజూరైన డిజిటల్ ఎక్స్ రే సెంటర్‌ను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

# కొల్తూర్‌లో శ్రీరేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట పూజలు

**శామీర్‌పేట, డిసెంబరు 9, ప్రభాతవార్త**
కొల్తూర్ గ్రామంలో నూతనంగ నిర్మించిన శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మ వారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట పూజలు ఘనంగ జరుగుతున్నా యి. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామం లో శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టల సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. విగ్రహ ప్రతిష్టల సందర్భంగ యజ్ఞ, హోమాలు, ప్రత్యేక పూజలు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి దంపతులు విచ్చేసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్‌తో పాటు మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్ కె.బిక్షపతి, నాయకులు వెంకటేశ్‌గౌడ్, యూసుఫ్ బాబ, దత్తుగౌడ్, బిక్షపతిగౌడ్, శ్రీనివాస్, పలువురు నాయకులు, గౌడసంఘం సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


.కొల్తూర్‌లో శ్రీరేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట సందర్భంగ జరుగుతున్న పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, భక్తులు

# మిన్నంటిన బిఆర్ఎస్ సంబురాలు

**ఆమనగల్లు, డిసెంబర్12, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీ జాతీయ పార్టీగా అవతరించి బిఆర్ఎస్ పార్టీగా ఎలక్షన్ కమీషన్ ఆమోదం పొందడంతో ఆపార్టీ శ్రేణులు శుక్రవారం పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి హర్షం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, మున్సిపాలిటీ కన్వీనర్ పత్యానాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, మండల పరిషత్ వైస్ చైర్మన్ జక్కు అనంతరెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబురాలలో పాలుపంచుకున్నారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో బాణాసంచా కాల్చారు. అనంతరం తీపి గుర్తుగా మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎంపిటిసి దోనాదుల కుమార్, నిరంజన్‌గౌడ్, జయరాంనాయక్, కమటం వెంకటయ్య, గుత్తి బాలస్వామి, సురమళ్ళ సుభాష్, తల్లోజు రామకృష్ణ, డేరంగుల వెంకటేశ్, పూసలి భాస్కర్, ఉప్పల రాములు, రమేశ్‌నాయక్, ఎనుముల రమేశ్, వడ్డెమోని శివకుమార్, రమేశ్‌నాయక్, లండం యాదయ్య, జంతుక అల్లాజి, వస్పుల సాయిలు, శ్రీనునాయక్, కొమ్ము మహేశ్, వస్పుల జంగయ్య, కొమ్ము ప్రసాద్, మహేశ్, వస్పుల జంగయ్య, సైదులు, సత్యం, నరేందర్‌నాయక్, మురళి, విఠాయిపల్లి రమేశ్, మద్దూరి ఆనంద్, పరమేశ్, సుమన్‌నాయక్, రహీం, ముజాహిద్, సామెల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లులో బాణాసంచా కాల్చుతున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు

ఖైరతాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఖైరతాబాద్‌లోని బస్తీల, కాలనీలలో అక్కడక్కడా ఉన్నటువంటి క్రిస్మస్ పేద కుటుంబాలకు అతిత్వరలో క్రిస్మస్ కిట్స్ ని అందించేందుకు ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు అంతా సిద్ధమయ్యారు. ఇప్పటికే కెసిఆర్ ఆదేశానుసారం పేద కుటుంబాలకు క్రిస్మస్ కిట్స్ ను అందించాలని ఆదేశించారు. ఈ మేరకు మంత్రి తలసాని సైతం అధికారులను, మరోవైపు ప్రజాప్రతినిధులను సిద్ధం చేశారు. గతంలో కన్నా మరింత మెరుగైన కిట్స్ ను క్రిస్మస్ కుటుంబాల వారికి వీరిలో పేదలకు అందించనున్నారు. అవసరమైన ప్రాంతాలలో వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ఘనంగా సెమీ క్రిస్మస్



**అల్వాల్..** అల్వాల్‌లో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. లెమన్స్ ఈవెంజీలికల్ ఫెలోషిప్ అల్వాల్ బ్రాంచ్ టీజేఏసీ మేడ్చెల్ జిల్లా అధ్యక్షుడు నాగమయ్య అద్వర్యంలో ఓల్డ్అల్వాల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా టీజేఏసీ రాష్ట్ర చైర్మన్ పురుషోత్తం రాష్ట్ర నాయకులు వేణు ఆర్వీ శ్రీనివాస్ మీనయ్యలు హాజరయ్యారు. ఫాస్టర్ ప్రసాదరావు ఆద్వర్యంలో క్రిస్టియన్ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలులో పాలుపంచుకున్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : కొంతం దీపిక



మారేడ్‌పల్లిలో దత్తసాయిని ఊరేగిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజిస్తే కోరుకున్న కోరిక్‌లు నెరవేరుతాయని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. సుబ్రమణ్య షష్టి, దత్తాత్రేయ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం నుంచి పుర వీధుల్లో నిర్వహించిన రథయాత్ర ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహన అధికారి సుధాకర్, చైర్మన్ సంతోష్ యాదవ్, ప్రతినిధులు చొల్లేటి రమేశ్, వేణుగోపాల్ చారి నర్సింహ్మా, పద్మజా, కొంతం నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధురాలు



బేగంపేట డిసెంబరు 9,ప్రభాతవార్త : తన ఇంట్లో జరగనున్న (పెళ్లి) శుభకార్యాని కి వచ్చిన తన తల్లి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుమారుడు ఆమె ఆచూకి కోసం బేగంపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసాడు. అతని ఫిర్యాదుపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసారు. వివరాలిలా ఉన్నాయి. బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ లోని లక్ష్మీ నివాస్‌లో తాతా వెంకటేశ్వర్లు అనే వ్యాపారి గడచిన 17సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. ఈ నెల 9వ తేదీన అతని కుమారుని వివాహం ఉండటంతో అతని సోదరుని భార్య పద్మతో కలిసి ఆయన తల్లి ఆదెమ్మ (74) శ్యాంలాల్‌కు వచ్చింది. ఒంటి గంట సమయంలో వారంతా భోజనం చేస్తుండగా ఆదెమ్మ ఇంటి నుంచి బయటకు వెళ్లి,తిరిగి ఇంటికి చేరలేదు. ఆమె గడచిన 5సంవత్సరాలుగా జ్ఞాపక శక్తి లోపంతో బాధపడుతుందని,ఇంటి నుంచి ఆమె బయటకు వెళ్లిన సమయంలో లైట్ గ్రీన్ కలర్ చీరె, పీచ్ కలర్ జాకెట్ ధరించి ఉందని,ఎత్తు 5.2అడుగులు ఉంటుందని, తెలుగు మాట్లాడుతుందని, ఆదెమ్మ ఆచూకి తెలిసిన వారు బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని సబ్ ఇన్స్‌పెక్టర్ కోర్వ గంగాధర్ తెలియజేసారు.

## కార్యకర్తలే పార్టీకి కొండంత అండ



కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రామచంద్రారెడ్డి, మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: వచ్చే అన్ని ఎన్నికల్లో విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ పిలుపునిచ్చారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని, పార్టీకి కార్యకర్తలు వెన్నుఎముక లాంటివారని స్పష్టం చేశారు. ఈ మేరకు డివిజన్‌లో 6, 7 బూత్ కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుజరాత్‌లో 7వ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించిందని, దీన్ని స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు పనిచేయాలని కోరారు. 6వ బూత్ కమిటి అధ్యక్షుడు జయకుమార్, 7వ బూత్ కమిటి అధ్యక్షుడు సోను కమిటి సభ్యులను ముఖ్యఅతిధులకు పరి చయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్‌ముదిరాజ్, నర్సింగ్‌గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: సర్కిల్-6 రేషన్ డీలర్స్ అసోసియేషన్ (అంబర్‌పేట) నూతనకార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులందరు సర్కిల్-6 ఏఎన్‌ఓ దీప్తిని కలిశారు.

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి



మత్స్యశాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెహిదీపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త : మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడంలో మత్స్యశాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మత్స్యకార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యశాఖలో పెండింగ్‌లో ఉన్న మత్స్యకారుల ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియోలను వెంటనే విడుదల చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని మత్స్యశాఖ కమీషనర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ...2014వ సంవత్సరం నుండి ప్రమాదంలో చనిపోయిన,తీవ్రంగా గాయపడిన మత్స్య కారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎక్స్‌గ్రేషియ, ఇన్సూరెన్స్ సంస్థల నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందక మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మత్స్యశాఖ కమీషనర్ లచ్చిరాంబుక్యాకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ముఠా విజయ్, రాష్ట్ర నాయకులు ముఠా దశరథ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పూలగాజుల జంగయ్య, ఆరుట్ల సొసైటీ అధ్యక్షులు తవిటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి గుడ్డిమల్ల గిరిప్రసాద్, మత్స్యకార్మికుల బాధిత కుటుంబాలు జిలమోని వెంకటేష్, ముత్తమ్మ, రాములమ్మ, గొట్టం శ్రీనివాస్‌లు ఉన్నారు.

## మానవ హక్కుల అమలు కోసం కృషి చేయాలి

సైఫాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త: దేశంలో రాష్ట్రంలో మానవ హక్కులు అమలు జరగడం లేదని, ఉల్లంఘన మాత్రమే జరుగుతున్నదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆరోపించారు. మానవ హక్కుల అమలు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతర్‌జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిజాం కళాశాలలో తెలంగాణ మేధావుల ఫోరం, నిజాం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిటి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో ఆయన ప్రసంగించారు. కులం, మతం, జాతులు సంబంధం లేకుండా ఎంతో మంది ప్రముఖులు ఈ దేశంలో ఎన్నో గ్రంథాలు రాయడం జరిగిందన్నారు. అన్ని రంగాలలో కల్తీ పెరిగినట్లుగా మానవ హక్కుల ఉల్లంఘనలో అన్ని రంగాలలో కొనసాగుతున్నదని చెప్పారు. ప్రపంచంలో ప్రముఖులు చేసిన త్యాగాల వల్లనే అంతర్‌జాతీయ మానవ హక్కుల దినోత్సవం వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నల్సార్ యూనియర్శిటి వైస్-చాన్సలర్ వి.బాలకృష్ణారెడ్డి, నిజాం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బీమా భూక్యా, పిజి, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డా.అనురాధగుమ్మడి, తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షుడు డా.రాజ్‌నారాయణ్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలి

### సిఈఓ మధుకర్ నాయక్



బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఖోఖో పోటీలను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 9 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చి జాతీయ, అంతర్జాతీయ క్రీడారంగాల్లో రాణించాలని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, అరిగె రామస్వామి ట్రస్ట్ చైర్మన్ అరిగె మధుసూదన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కంటోన్మెంట్ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుకర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడల వల్ల శారీరక, ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఈ పోటీల్లో తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల నుంచి 360 మంది బాలబాలికలు పాల్గొనడం అభినీయమన్నారు. మూడు రోజుల పాటు జరిగే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా అన్ని వసతులతో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెటరన్ అంతర్జాతీయ క్రీడాకారుడు మర్రి లక్ష్మారెడ్డి, బిజెపి నేత మల్లికార్జున్, బాణుక మల్లికార్జున్, ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్, జిల్లా కార్యదర్శి పోచప్ప, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది



ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో శంకుస్థాపన ర్యాలీగా తరలివెళుతున్న ఎర్రగడ్డ టిఆర్ఎస్ నాయకులు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త: పట్టణాభివృద్ధి లో అగ్రగామిగా నిలుస్తూ ప్రజలకు సదుపాయాలను కల్పించడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎర్రగడ్డ టిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ అన్నారు. శుక్రవారం ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి జూబ్లీహిల్స్ శాసన సభ్యులు హైదరాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు మాగంటిగోపినాథ్ ఆదేశాల మేరకు పెద్దఎత్తున నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ నుంచి డి.సంజీవ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా బైక్‌లతో వెళ్ళారు. తెలంగాణ ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు.

## భగవద్గీత పుస్తకా పంపిణి



భగవద్గీత పుస్తకాలను పంపిణి చేసిన బిజెపి నాయకులు డి.గోపాల్‌జీ,ఎం.కృష్ణగుప్తలు

బేగంబజార్, డిసెంబర్ 9ప్రభాతవార్త: గుజరాత్‌లో వరుసగా 7వసారి బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపిరాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జ్ డి.గోపాల్‌జీ, కిసాన్‌మోర్చ కార్యదర్శి ఎం.కృష్ణగుప్తలు బిజెపి నాయకులకు భగవద్గీత పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉమాశంకర్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి ధనుర్మాస వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను 14వ తేదీ నుంచి 2023 జనవరి 14వ తేదీ వరకు అంగరంగ వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం వ్యవస్థాయ వంశీయుడు స్వర్గీయ జి.రాజేంద్రనాథ్ గౌడ్ కుమారుడు బి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు వివరించారు. 16న ధనుర్మాస ఉత్సవం ప్రారంభమవుతుందని, 28 నుంచి 2023 జనవరి 1 వరకు పహల్‌పత్తు ఉత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు సాయంత్రం ఆరు గంటలకు దేవాలయం ద్వారబంధనం ఉంటుందని, 2న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు. 2 నుంచి 6 వరకు రాపత్తు ఉత్సవాలు, 6న రాత్రి ఏడు గంటలకు నమ్మాళ్వార్ పరమ పదోత్సవం ఉంటుందన్నారు. 11న ఉదయం ఐదున్నర గంటలకు కుడారై ఉత్సవం ఉంటుందని, 14న భోగి పండుగ సందర్భంగా రాత్రి ఏడు గంటలకు గోదా సమేత రంగనాథస్వామి వారి కల్యాణం ఉంటుందని, 15న మకర సంక్రమణ పర్వదినోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం ఉంటుందన్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని అన్నారు.

## సంగీత శిక్షణ తరగతులకు దరఖాస్తులు

చిక్కడపల్లి, డిసెంబరు 9 ప్రభాతవార్త: సంగీత శిక్షణ తరగతులను శ్రీసాయిశృతి సంగీత అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు అకాడమి డైరెక్టర్ వసుధామూర్తి వివరించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ లో తరగతులుంటాయని, ఇందుకోసం ఆసక్తిగల వారు దరఖాస్తులు చేసుకోవచ్చని, ప్రతినోట అన్నమయ్య అనే శీర్శికతో ప్రతి వవారం ఒక కొత్త కీర్తన నేర్పిస్తూ 2015లో ప్రారంభించి ఇప్పటివరకు ఎంతో మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కూచిపూడి నృత్యం, కర్ణాటక శాస్త్రీయ సంగీతం(గాత్రం)లో శిక్షణ ఇస్తామని అన్నారు. డిసెంబర్ నెలలో 10, 17,24, 31 తేదీల్లో అన్నమయ్య. రామ్‌దాసు కీర్తనలు,భజన్‌లు, తదితర ఆధ్యాత్మిక గేయాలు, ఇతర భక్తిగీతాలు(సాంప్రదాయ భక్తిగీతాలు), వీటితో పాటు సంప్రదాయ పెళ్లిపాటలు, మంగళహారతులువంటి వాటిలో తరగతులు కూడా ఉంటాయన్నారు.

# సోనియాగాంధీ త్యాగం మరువలేనిది





సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సత్యంశ్రీరంగం, పండ్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్,కాంగ్రెస్ నాయకులు





మూసాబౌలి వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

### ఘనంగా సోనియాగాంధీ జన్మదినం

**మెహిదీపట్నం..** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల కృష్ణ ఆధ్వర్యంలో దర్బార్‌మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూరాకుల కృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే నేడు రాష్ట్రం రాంబందులపాలైందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. ప్రత్యేక పూజల్లో స్థానిక నాయకులు రవీందర్, గిరి, రామ్‌కుమార్, గోవర్ధన్‌రెడ్డి, రఘు తదితరులున్నారు.

### రక్తదాన శిబిరం..

**కెపిహెచ్‌బి కాలనీ..** ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురష్కరించుకుని బోయిన్‌పల్లిలో గల మహాత్మాగాంధీ ఐడియాలజీలో శుక్రవారం కాంగ్రెస్ నేతలు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకటపల్లి నాయకులు ఏబ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి, బి బాక్ల్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్, ఓబీసీ చైర్మన్ తూము సంతోష్ పటేల్, సీనియర్ నేతలు బందీగా బాలనర్సింహ్, సత్యంయాదవ్, చెన్నయ్య, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఆకుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### సోనియాగాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం : డా.సత్యంశ్రీరంగం

**కెపిహెచ్‌బి కాలనీ..** సోనియాగాంధీ త్యాగం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని టిపిసిసి నాయకులు డాక్టర్ సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ వివేక్‌నగర్‌లో ఏఐసిసి మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో టిపిసిసి డా.సత్యంశ్రీరంగం చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్ళు, బిస్కెట్ ప్యాకెట్లు పంపణీ చేశారు. బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో మెగా రక్తదాన శిబిరంలో టిపిసిస సభ్యులు డా.సత్యం శ్రీరంగం రక్తదానం చేశారు. ఈ సందర్కభంగా టిపిసిసి అధ్యక్షులు మల్కాజగిరి పార్లమెంట్ సభ్యులు రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని సత్యంశ్రీరంగం తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సోనియాగాంధీ 60 ఏళ్ళ తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి ఆమె పుట్టినరోజున రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన సోనియా గాంధీ తెలంగాణ దేవత అని, కెసిఆర్ వల్ల తెలంగాణ రాలేదని సోనియాగాంధీ త్యాగ ఫలితమే తెలంగాణ అని అన్నారు. ఆమె యొక్క త్యాగం, సేవలు మరిచిపోలేమని గుర్తు చేశారు. యువత, నిరుద్యోగుల బలిదానాలకు ముగింపు పలకాలని ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన గొప్ప మానవతావాది సోనియాగాంధీ అని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలనీ సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము వేణు, కృష్ణరాజ్‌పుత్, జహంగీర్, కృష్ణచైతన్య, ఉపాధ్యాయురాలు తులసి, ప్రత్యూష, శారద, షాబా తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతాం : శీలం

**బేగంపేట..** ఇటీవల జరిగిన హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపిందని, టీపీసీసీ కార్యదర్శి శీలం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ 68వ జన్మదినం సందర్భంగా ప్యారడైజ్ వద్ద శీలం ఆధ్వర్యంలో జన్మదిన వేడు కలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా శీలం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో భాజపా ప్రభుత్వం, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు మోసపు మాటలు చెప్పి గద్దె నెక్కాయని,ప్రజల సొమ్ము దోచుకుంటూ వారిని మోసం చేస్తున్నా యన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు గంగాధర్ గుప్తా,తాళ్ల శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఎం.ఆర్.శ్రీనివాస్, సురేష్, శివకుమార్, అబ్దుల్‌కరీం, నజీర్(అడ్డు), శైలేష్‌గౌడ్, అశోక్‌చారి, ఎలీషా తదితరులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్

### చార్మినార్ వద్ద పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్..** కాంగ్రెస్ అధినేత్రి ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 76వ జన్మ దినం సందర్భంగా శుక్రవారం చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్), దినేష్, మూసాకాశిం, ఓంప్రకాష్ శర్మ,నర్సింహ గౌడ్,టి.చందు,అస్కర్ అలీబేగ్, శ్రీనివాస్,దేనిష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### మూసాబౌలి వద్ద రక్తదాన శిబిరం

**చార్మినార్..** కాంగ్రెస్ అధినేత్రి ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ 76వ జన్మ దినం సందర్భంగా శుక్రవారం చార్మినార్ నియోజకవర్గం మూసాబౌలి వద్ద హైదరాబాద్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్,హైదరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.రోహిత్, ఉపాధ్యక్షులు అస్లాం,షరీఫ్,కాంగ్రెస్ నాయకులు తిరుపతి చంద్రశేఖర్, పలువురు పాల్గొన్నారు.

## సురభి అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త: సురభి ఇంటర్నేషనల్ మ్యూజిక్,డాన్స్ అవార్డు ఫెస్టివల్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సురభి అకాడమీ ఆఫ్ ఫెర్ఫార్మింగ్ డైరెక్టర్ ప్రముఖ నర్తకి డాక్టర్ సురభి లక్ష్మీశారద తెలిపారు. డిసెంబర్ 29,30 తేదీల్లో ఓయూ క్యాంపస్ రోడ్‌లోని ఆంధ్రమహిళాసభ (ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్)లో ఫెస్టివల్ జరుగుతుందన్నారు. శాస్త్రీయ జానపద, నృత్యరూపకాలు, సోలో/గ్రూప్, ఫ్యూజన్, సెమిక్లాసికల్ అంశా ల్లో ప్రదర్శనలు ఉంటాయన్నారు. అలాగే సంగీత విభాగంలో ఇనిస్టుమెంటల్, క్లాసికల్, డివోషనల్, లైట్, ఫోక్, పేట్రి యాటిక్, గ్రూప్, సోలో కరాటే అంశాల్లో ప్రదర్శనలు ఉంటా యన్నారు. డ్రామా లేటరేచర్, శిల్పం, లాయర్స్ , డాక్టర్, మీడియా, టీచర్స్ ,మహిళలు పిల్లలకు ప్రభిభా అవార్డులు ప్రధానం చేయాలని నిర్ణయించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తిగల వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

## కళాకారులను ప్రోత్సహించేందుకే ఎగ్జిబిషన్

ధర్నాచౌక్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: కళాకారులను ప్రోత్సహించేందుకే గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్స్ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ అధ్యక్షులు బొల్లం సంపత్‌కుమార్ గుప్తా, కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి డాక్టర్ బుద్ధ ప్రకాష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్స్ మరియు హ్యాండ్లూమ్స్ ఎగ్జిబిషన్ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని, దేశంలోని పలు రాష్ట్రాల నుండి కళాకారులు తాము తయారు చేసిన వస్తువులను ఇక్కడ ప్రదర్శిస్తున్నారని తెలిపారు. తయారీదారుల నుండి నేరుగా వినయోగదారునికి చేరేందుకు ఇదొక మంచి వేదిక అని, దీని ద్వారా కొలుగోలు దారులకు కూడా తక్కువ ధరలకే నాణ్యమైన వస్తువులు లభిస్తాయని పేర్కొన్నారు. ఈనెల 9 నుండి 18 వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో 150 మంది హస్తకళాకారులు పాల్గొంటున్నారని, ఈ ఎగ్జిబిషన్‌లో తెలంగాణ హస్తకళలు, చేనేత వస్త్రాలతో పాటు ఇతర ప్రాంతాల కళాకారులు వారి వారి వస్తువులను వినియోగదారులకు స్వయంగా విక్రయించుకునే అవకాశం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఛీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల, జూట్ బోర్డు నేషనల్ రీజనల్ ఇన్‌చార్జి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మార్చడం పట్ల ఆహ్వానం పలికిన సమైక్యాంధ్ర పార్టీ





సమావేశంలో మాట్లాడుతున్న కుమార్‌చౌదరియాదవ్

సైఫాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్)కి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున ఉద్యమించి పోరాడిన సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ నేడు టిఆర్ఎస్ పార్టీని భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)గా మార్చడాన్ని స్వాగతించింది. మిఠాయిలు పంపిణి చేసింది. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమన్నారు. బిఆర్ఎస్ స్థాపించిన వేళ రెండు తెలుగు రాష్ట్రాల విభజన హామీలపై కెసిఆర్ కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేసి హామీలు అమలు అయ్యేవిధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కెసిఆర్ ముందుకు వచ్చి విభజన హామీలపై ముందుగా ఉద్యమం చేపడితే తాము పార్టీ తరపు న సంపూర్ణంగా మద్దతు ఇస్తామని ప్రకటించారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమావేశాలు పెట్టి పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ అనే పదంలోనే తెలుగు అని ఉందని, తెలుగు అనగా తెలుగు ప్రజలని అర్థమన్నారు. కెసిఆర్ ముందుగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కార దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీశైలంయాదవ్, కార్యదర్శి ఎన్.ఐలయ్య, సంయుక్త కార్యదర్శి అర్జున్, నాయకుడు విక్రమ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి లోపాలు.. ప్రజల పాలిట శాపాలు

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న పి.సాయిబాబా

ధర్నాచౌక్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం 2020లో తెచ్చిన ధరణి పోర్టల్ లో ఉన్న లోపాలు సామాన్య ప్రజల పాలిట శాపాలుగా మారాయని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఘాటుగా విమర్శించారు. శుక్రవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ నగర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూసమస్యల సత్వర పరిష్కారం కోసం అవినీతి మయమైన రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను ప్రక్షాళన చేస్తామంటూ గొప్పలు చెబుతూ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ రైతులకు కొత్త చిక్కులు తెచ్చి పెట్టిందని ఆరోపించారు. ధరణి ద్వారా కొత్త భూసమస్యలు తలెత్తి రైతులు మధ్య వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు, ఘర్షణలు, ఆత్మహత్యలు, హత్యలకు దారితీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ లోపాల పుట్టగా తయారైందని, దాదాపు 14 లక్షల మంది అసైన్డ్ భూముల లబ్ధిదారులు మెజార్టీ రైతులు దీనివల్ల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డేటా ఎంట్రీ తప్పులతో పాత ఓనర్లు తెరపైకి వస్తున్నారని, మ్యుటేషన్ కాని భూములకు డబుల్ రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయని, ఇదే అదనుగా అనేక మంది అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అసలైన రైతులు తమకు ఉన్న భూమిపై రైతు బంధు కూడా పొందలేకపోతున్నారని అన్నారు. సమగ్ర సర్వే పేరుతో గతంలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేకూడా బూటకం అని ధరణి పోర్టల్ ద్వారా తెలుస్తోందని అన్నారు. ఇది కేవలం మీ అక్రమ భూములను సక్రమం చేసుకోవటానికి వేసిన ఎత్తుగడ మాత్రమేనని విమర్శించారు. 1986కు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆస్థిపాస్థులు ఎంత ఈరోజు ఎంత అనే విషయం ప్రజలకు తెలియాలని డిమాండ్ చేశారు. ముందు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ఉన్న భూములను ధరణి పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని ప్రజలకు మార్గదర్శకంగా నిలబడాలని, లేనిపక్షం రెవెన్యూ కార్యాలయాన్ని, ఎంఆర్ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, జోగిందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

